


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


| | | |
|---|---|---|
| సంపుటి : 06 | **నేపథ్యం: సర్వ ప్రేరణాధికారి శ్రీ సార్** | పౌర్ణమి |
| సంచిక : 07 | **నూతన ఆంగ్ల సంవత్సర ప్రత్యేక సంచిక** | జనవరి 17, 2022 |


| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగంలో ఒక్క పైసా కూడా గవర్నమెంట్ సొమ్ము వాడటం, కట్టక పోవటం "రాజద్రోహం" అనే ధర్మ సూక్ష్మాన్ని సోదాహరణంగా వివరిస్తున్నారు : http://saimastersevatrust.org/Speeches/LokaGnanam_Satyam_Dharmam_Effects.mp3 |


**సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిర్ జ్ఞానమపోహనం చ ।**
**వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో వేదాంతకృద్వేదవిదేవ చాహమ్ ॥**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

(భగవత్ గీత 15.15) భావము: నేను సమస్త ప్రాణుల హృదయములలో స్థితమై ఉన్నాను, నా నుండే జ్ఞాపకశక్తి, జ్ఞానము, మరియు విస్మృతి (మర్చిపోవుట) కలుగుతాయి. అన్ని వేదముల ద్వారా తెలుసుకోబడవలసిన వాడను నేను మాత్రమే, వేదాంత రచయితను నేనే, మరియు వేదార్ధమును తెలిసినవాడను నేనే.



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ సమాధి వద్ద పిల్లలు, పెద్దలు కలిసి సామూహిక పూజ చేసిన అనంతరం


**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ underlined టైటిల్స్ లను క్లిక్ చేయండి.**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | సార్ తో (శివ డైరీ) విషయాలు | 8 |
| 3 | భక్తుల అనుభవాలు | 16 |
| 4 | సార్ లెటర్స్ | 22 |
| 5 | మహాత్ముల వాక్యాలు | 30 |


## సంపాదకీయం

### సర్వ ప్రేరణాధికారి - మార్గదర్శి

భగవంతుడు సర్వ ప్రేరణలకు కారకుడు అని అర్థం.


శ్రీ సుబ్బరామయ్య సార్ సాయి మాస్టర్ బోధామృతం 336 వ పేజీలో "అన్నివేళలా ఆనందంగా ఉండగలగాలంటే- రాగద్వేషాలు సమూలంగా దహించబడాలి. అట్లా దహించబడాలంటే భగవంతుని సర్వసమర్థత్వం,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సర్వజ్ఞత్వం, సర్వ వ్యాపకత్వాల మీద గొప్ప విశ్వాసముండాలి. ఎవరినీ తప్పు పట్టేవీలులేదు. ఆదిలో అపరాధం ఎవరిది? అని యోచించు. సర్వం చేసేది ఆయనే. అదే అల్లామాలిక్ అనేందుకు అర్థం.

"మత్తః స్మృతిరిజ్ఞాన మపోహనంచ" అన్నాడు కృష్ణుడు గీతలో.

"నా ఆజ్ఞలేక ఆకైనా కదలదు" అన్నారు సాయి.

"నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు శ్రీ స్వామివారు" అని చెపుతారు.

పైన చెప్పినది చదవటానికి, వినటానికి, ప్రక్కవారికి చెప్పటానికి బాగానే ఉంటుంది. కానీ "నేను ఆలోచించటం వల్లనే బిల్డింగ్ కట్టాను, నేను చదవటం వల్లే ఉద్యోగం వచ్చింది, డాక్టరు వైద్యం చేయటం వల్లే నా రోగం తగ్గింది, నేను చెప్పినట్లు మీరు చేయకపోవటం వల్లే ఆ తప్పు, నష్టం జరిగింది" అనే మాటలు మన నరనరాల్లో జీర్ణమై ఉన్నవి. అవే మన ప్రవర్తనను మలుస్తున్నాయి. వాస్తవానికి ఒకసారి మన ఆలోచనలు ఎంత అల్పమైనవో తెలుసుకుందాము.


❖ ఎన్నో సైన్స్ మ్యాగజైన్స్ ప్రకారం ఒక మనిషి రోజుకు 6,000 ఆలోచనలు నుండి 30,000 ఆలోచనల దాకా చేస్తాడు అని వ్రాసి ఉంది. కొంచెంసేపు అదే నిజమనుకుంటే వాటిల్లో దాదాపు ఒక్కటి కూడా మనమనుకున్నట్టు జరగదు. ఉదాహరణకు ఆకలి వేస్తోంది అన్నం తినాలనే ఆలోచన వచ్చి అన్నం తినటం కాదు ఎందుకు అంటే అది మనుగడకు కావలసినది. కానీ ఆకలి వేసినప్పుడు ఏ కూర, ఏ పప్పు, ఏ వంటకం ఎలా ఎంత హాయిగా తిందామనుకుంటామోననే ఆలోచనలు ఏవీ మనమనుకున్నట్టు  జరగవు. మరి మనం ఆలోచించటం ఎందుకు?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

- మన మెదడుకు మిగిలిన అవయవాల కన్నా ఎక్కువ శక్తి కావాలి. మన మెదడు ఇటువంటి అద్భుతమైన వ్యర్థ ఆలోచనల కోసం సుమారు 20% నుండి 30% శక్తిని తీసుకుంటుంది. భలే చిత్రంగా ఉంది కదా! పోనీలే ఎక్కువ శక్తి కావాలంటే ఎక్కువ ఆహారం తీసుకుంటాము (అదే ఆహారం ఇంకొక జీవికి ఉపయోగ పడినా నేను తింటాను తప్పేముంది?) దాని వలన ఇంకేమీ ఇబ్బందులు లేవు కదా! అంటే అసలు ఇబ్బందే ఆలోచనల వలన ఏర్పడిన మనస్సు వలన! ఎలా?
- శ్రీ సుబ్బరామయ్య సార్ చెప్పినట్లు "మన ఆలోచనలు ముఖ్యంగా రాగ ద్వేషాలకు సంబంధించినవి. మనమీ జన్మలో రాగద్వేషాలకు లోనైనట్లయితే ఆ భావాలు మన వాసనలుగా మన మరణానంతరం మనలను వెంబడిస్తాయి. **రాగ ద్వేషాలకు లోనవుతున్నామంటే భవిష్యత్ జన్మలలోని అనుభవాలు మనమే సిద్ధంచేసుకుంటున్నామని అర్థం**".

అంటే మనం ఇలా పరిమితంగా (అంతటా ఉన్న చైతన్య స్వరూపమనే స్పృహ కోల్పోయి) ఉండటానికి కారణం మన ఆలోచనలే! కొంచెం ఆలోచిస్తే మన ప్రమేయం లేకుండా మన శరీర అవయవాలు (ఊపిరితిత్తులు, జీర్ణాశయం, కాలేయం మొ||వి ) అన్నీ పనిచేస్తున్నాయి.

అది ఒప్పుకుంటాము కానీ మనిషి సంఘజీవి కదా, ప్రక్కవారితో వ్యవహరించటానికి ఆలోచనలు లేకపోతే ఎలా అంటే పూజ్యశ్రీ ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారు గారి ఆశీస్సులతో శారదా వివేక్ గారు రచించిన "శ్రీ సిద్ధరూఢ స్వామి చరిత్ర" గ్రంథంలోని ఒక సన్నివేశాన్ని తరచి చూస్తే మనందరిలో (మనము గుర్తించకుండా ఉన్న) పరమాత్మ ఎలా అందరినీ ప్రేరణ చేస్తారో తెలుస్తుంది. (45వ పేజీ నుండి (https://www.saibharadwaja.org/books/readbook.aspx?book=Sri-Siddharudha-Swamy-Charitra&page=45):

“బద్వేలి గ్రామంలో దేవాలయంలో కూర్చునివున్న సిద్ధులను (సిద్ధరూఢ స్వామిని) కాపలావాడు, "ఎవరు నువ్వు?" అని అడిగాడు. సిద్ధులు ఏమీ మాట్లాడక పోవడంతో కొత్వాలు దగ్గరకు తీసుకువెళ్ళాడు. కొత్వాలు ఎన్ని ప్రశ్నలు వేసినా మాట్లాడక పోవడంతో, సిద్ధులను ఒక చీకటి గదిలో వేసి, తాళం వేశారు. మూడు రోజుల తర్వాత బయటకు తీసుకువచ్చి, మళ్ళీ ప్రశ్నించినా సిద్ధులు జవాబివ్వక పోవడంతో కొరడాతో కొట్టడం ప్రారంభించారు. దెబ్బదెబ్బకు సిద్ధులు "శివార్పణమస్తు" అంటూండడం విని, ఒక బ్రాహ్మణుడు పరుగున వచ్చి, "ఈతడు బ్రహ్మజ్ఞాని వలె కన్పిస్తున్నాడు. ఇతడిని  కొట్టకండి" అని చెప్పి, విడిపించి తన ఇంటికి తీసుకువెళ్ళి సకలోపచారాలతో పూజించి వారిని తమ ఇంటిలో కొన్నాళ్ళుంచుకొన్నాడు. ఆ వూరి వారంతా సిద్ధుల వద్దకొచ్చి ఆధ్యాత్మబోధ వింటూ, ఇంతటి మహాత్ముని శిక్షించినందుకు కొత్వాలు మీద కోపించారు. కొత్వాలు కూడ ఆ మహనీయుని పట్ల తాను చేసిన అపరాధానికి పశ్చాత్తపుడై సిద్ధుల కాళ్ళ మీద పడ్డాడు. సిద్ధులు మాత్రము **"నా కర్మను ఈ రీతిన పరిహరించిన నీవే నాకు ఆప్తుడవు"** అంటూ కొత్వాలుకు నమస్కరించారు. కొత్వాలు కలవరపడి "పరమ పాపినైన నన్ను రక్షింపుమని శరణు వేడితే మీరే నాకు నమస్కరించి నన్ను ఇంకా ఏ నరకానికి పంపుతారు?" అని కన్నీరు కార్చాడు. అప్పుడు సిద్ధులు, **"కొత్వాలూ విను. నా కర్మము నీ దృష్టి ద్వారము గుండా నీ మనస్సులో చేరినది. అక్కడ అంతర్యామియైన గురువు నిన్ను ప్రేరేపించి, నీ చేత ఈ పని చేయించారు. నా కర్మమును నాకు తినిపించి, తీర్చివేసిన ఆ గురువుకు నా నమస్కారములు. దీనివలన నీకు ఏ బాధా కలుగదు"** అని ఆశీర్వదించి పంపారు.

పై లీల జాగ్రత్తగా గమనిస్తే మన ఆలోచనలతో ప్రమేయం లేకుండా అన్ని పనులను, వ్యవహారాలను సద్గురువే అందరినీ వారి వారి ఆత్మలో ప్రేరేపించి ఎవరికీ రావలసిన అనుభవం ఇస్తారు. అందువలన మన మనస్సు శాంతించే మార్గాన్ని శ్రీ సుబ్బరామయ్య మాస్టారు "శ్రీ సాయి మాస్టర్ బోధామృతం"లో ఇలా వ్రాస్తారు.

"ఆదిలో అపరాధం ఎవరిది? వీడిట్లా ద్రోహం చేశాడు. వాడూ చేశాడు, వాడిలాంటి వాడు, వీరిలాంటి వారు అని నిరంతరము పరనింద చేస్తూ పంది చేసినట్లు వ్యవహరించే మనసును లొంగ దీసుకునే గొప్ప మార్గమిది. వాడు మలభక్షణచేస్తూ ఈ జన్మలో అలా చెడ్డగా ప్రవర్తించుటకు కారణమేమిటి ? గత జన్మ సంస్కారాలు. అలా వెనక్కు పోగా పోగా మొట్టమొదట వాణ్ణి అలా సృష్టించింది భగవంతుడే గదా. గనుక భగవంతుని నిందించ సాధ్యమా? వాళ్ళనట్లా చేశాడు వీళ్ళనిట్లా చేశాడు భగవంతుడు. గనుక వాళ్ళు అలాగే ప్రవర్తిస్తారు. ఎవరినీ తప్పు పట్టేందుకు వీలులేదు. మన కెంత హాని జరుగుతున్నా ఈ భావనలో స్థిరంగా నిలువగలిగితే ఆనందమే ఆనందం. ఇప్పుడు మనకు జరిగే హానికి పూర్వ జన్మల ఋణానుబంధాలే కారణమని బాగా మననం చేసి ఆ భావంలో స్థిరంగా నిలువడమే సాధన".

సద్గురు లీలా మనన, చింతనతో, ఎప్పుడూ ఆనంద చైతన్య స్వరూపుడూ, సర్వప్రేరకుడూ అయిన ఆ సద్గురువును మనందరమూ మనలోనూ, అంతటా దర్శించెదము గాక! ఆ ఎరుకతో కూడిన మన "ఆట పాటలతో మిమ్ము (ఆ సద్గురు మూర్తిని) మెప్పించెదము" గాక !

- ప్రసాద్

ఈ నెల సంచిక ద్వారా శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి అనంతరం నిత్యసత్యుడై - సర్వ ప్రేరణాదికారిగా ఇచ్చిన అనుభవాలను, మార్గ దర్శకత్వాన్ని ఇక్కడ పొందు పరుస్తున్నాము.

## శ్రీ సార్ సన్నిధి: సాయి శివ డైరి

"పూజ తపస్సు ఎప్పుడు అవుతుందంటే రోజు ఏ మారకుండా, అసలు కుదరకుంటే రోజు చేసే టైం లో చాలా షార్ట్ గా ఒక 15 నిమిషాలు పదినిమిషాలు లేక రెండు నిమిషాలైనా, పట్టుదలగా చేస్తూ ఉంటే అది తపస్సు. ఇది జ్ఞానేశ్వర్ మహారాజ్, మాస్టర్ చెప్పింది" అన్నారు.

"కఠోర నియమ పాలన వీడు చేయగలడు, చేస్తాడు అన్న ఎలిమెంట్ ఉన్నవారినే స్వామి ప్రపంచంలో ఎక్కడున్నా దగ్గరకు తీస్తారు. లేకుంటే పొయ్యేవాళ్ళను..."

2-10-04

మొన్న గొలగముడి నుండి వచ్చాను. సార్ పోయినసారి కూడా బ్రహ్మచారులు ఎలా ఆహారం తినాలో బాగా చెప్పారు. సార్ ఇంతకు మునుపు 3 స్పూన్లు చక్కర తినేది, ఇప్పుడు ఒక్క స్పూనే చేసారు. అప్పటినుండి స్వామి లీలలు బాగా గుర్తు వస్తున్నాయట! "స్వామి కృప కారణం కాదు. ఆయన కృప నేను చక్కెర తింటున్నప్పుడు మాత్రం లేదా? అప్పుడు ఉంది, ఇప్పుడు ఉంది. కానీ నేను చక్కెర తగ్గించి నందువల్ల లీలలు గుర్తుకు రావటం జరుగుతుంది. మాస్టారు "మనకు రాసి ఉన్నట్లు జరుగుతుంది. ఎవరి ముఖాన ఎలా రాసి వుంటే అలా జరుగుతుంది" అంటే

అసలు ఒప్పుకునేవారు కాదు. అయితే భగవద్గీత, యోగవాశిష్టం అవతల పారేయాలి. అవి చెప్పిన వాళ్ళేమీ పిచ్చి వాళ్ళు కాదు! అవన్నీ ఇలా-ఇలా చెయ్యాలి, ఉండాలి అని చెప్పిందెందుకు? మనం ముఖాన రాసినట్లు మనం ఉండేటట్లయితే!
మన ప్రయత్నానికే ప్రాధాన్యం ఇచ్చారు. మనం ఎంతగా ఇంద్రియాలలో చరించకుండా ఉంటె అంత ప్రజ్ఞ ఉంటుంది. మన మేధస్సు పని చేస్తుంది. ఇంద్రియాలలో చరించకుండా మాస్టారు ఎలా వండుకునేవారో చెప్పారు. వివాహం కానంత వరకూ బొగ్గుల కుంపటిలో ఒక గిన్నెలో బియ్యం, కూరముక్కలు, చింతపండు, పోపు సామాన్లు, కొద్ది నూనె, పచ్చి మిరపకాయ ఇలా అన్నీ పడేసేవారట! అవి ఉడికిపోయాక దానికి పెరుగు కలుపుకుని (పెరుగు కుడి చేత్తోనే తీసుకునేవారట) కొద్దిగా తినేవారట! వివాహమయ్యాక అమ్మగారు ఎలా చేస్తే అలాగే (అన్నింటితో కూర, చారు, పచ్చళ్ళు విడిగా) తినేవారు. పెళ్ళాం వచ్చేవరకూ మాత్రం ఫుడ్ విషయంలో చాలా జాగ్రత్తగా రుచులు చంపే తినాలి. ఆ తరువాత మళ్ళా "ఇంద్రియాణాం హి చరతాం- అని నీ వంట నేను తినను  అనకూడదు" అని అభినయిస్తూ చెప్పారు.

కేవలం పుణ్యమే అన్నింటికీ మూలం. ఎందుకో గానీ నాకు పుణ్యం బాగానే ఉంది. ఎందుకంటే అదే మాస్టారి వద్దకు వారం వారం తీసుకెళ్లింది. ఆ పుణ్యం ఆర్జించడానికి భగవద్గీతలో దేవ, ద్విజ, ప్రాజ్ఞ పూజనం, సౌచం, మార్జవమ్; అహింసా సత్య మాక్రోధం... అని చెప్పారు. పూజ చేస్తే తరువాత మిగిలినవి.. ఈ పూజను తపస్సు అని జ్ఞానేశ్వరీ భగవద్గీతలో చెప్పారు. నేను మాస్టర్ తో నాకు పూజకు వస్తువులు వెతకటం చేయడం

ఇబ్బందిగా ఉంది. కమ్మగా వారి రూపాన్ని మనస్సులో ధరించి ఉండాలని ఉంటోంది అంటే, ఆ మహనీయుడు అలాగే అన్ని ఉపచారాలు మానసికంగా చేయమని, పూజ మాత్రం ఏమారవద్దని చెప్పారు. పూజ తపస్సు అని చెప్పింది జ్ఞానేశ్వర్ మహారాజ్. మాస్టర్ రోజూ ఒకే నియమిత కాలంలో చేస్తే 1 రూపాయికి - 1 రూపాయ ఫలితం, లేకుంటే పైసా ఫలితం. ఎన్ని నెలలో చెప్పి చెప్పి నా చేత చివరకు చేయించారు". ఆ చెప్పడం కూడా సార్ ఉన్నప్పుడు మాస్టారు ప్రక్కవారికి చెప్పేవారట. అప్పుడు ఒకసారి సార్ “సార్! నాకే డైరెక్ట్ గా చెప్పొచ్చు గదా! అంటే, అలా చెప్పకూడదు సుబ్బరామయ్యా! అన్ని సార్లు చెపితే “ఛీ! చేయలేకపోతున్నానే” అని, అసలు రావడానికే ఇష్టం ఉండదు. రావడం మానేస్తారు. ఇతరులకు చెబుతుంటే “అరే ఇది ఎంత గొప్ప విషయమైతే ఇన్ని సార్లు చెబుతున్నారు? చేసి చూద్దాం!” అనిపించి వారంతటవారే చేస్తారు" అన్నారు. ఆ తరువాత సార్ సిన్సియర్ గా మూడు సంవత్సరాలు చేయబట్టే ఆనంద స్థితి రావడం జరిగింది. "మాస్టారి దగ్గర తల ఊపి ఆయన చెప్పింది చేయకుండా ఉంటె ఆయన కృప కలిగేది కాదు. ఆయన కృప ఉందనడానికి నిదర్శనం చివటం అమ్మ ఆ విధంగా ట్రీట్ చెయ్యడం".

5-01-05

రమణ మహర్షి గురించిన పుస్తకం “Ramama Smrti” లో sampurnamma గారు ఇలా చెప్పారు.

He would allow nothing to go waste. Even a grain of rice or a mustard seed lying on the ground would be picked up, cleandup carefully, taken to the kitchen and put in its proper

tin. I asked him why he gave himself so much trouble for a grain of rice. He said “Yes, this is my way. I let nothing go to waste. In these matters I am quite strict. Were I married, no woman could get on with me! She would run away”. On some other day he said “This is the property of my Father Aruchala. I have to preserve it and pass it on to his children”.

రెండు వారాలు క్రితం శివరత్నం సార్ తో “మనసు అసలు కంట్రోల్లో ఉండడం లేదు. ఆయన ముందు కూర్చున్నా ఆలోచనలు రకరకాల పనులు, విషయాలపై ఆలోచన పోతుంది” అన్నారు. దానికి సార్ “ముందు రెండు నిమిషాల పాటు ఏ ఆలోచన లేకుండా కేవలం నామస్మరణ చేయాలని పెట్టుకొని చేయాలి”. తరువాత రోజూ అలా చేస్తూ తరువాత గ్రాడ్యుయల్ గా ఆ time పెంచుకుంటూ, రోజు అలా చేస్తూ ఉంటే, అన్ని ఆలోచనలు పోతాయి” అన్నారు. అంటే “మొదట కొన్ని రోజులు రెండు నిమిషాలు, తరువాత ఐదు నిమిషాలు, 15 నిమిషాలు ఆ విధంగా పెంచాలి. ముందు ఆయన చెప్పిన పని చేయాలి. దానికి శరిరం కండిషన్లో ఉంచడం, ఉంచుకోడానికి ఏది తింటే ఉంటుందో నువ్వే చూసుకోవాలి” అన్నారు. మధ్యాహ్నం వేణుగారు రూములోకి వచ్చి సాయంత్రం సత్సంగం టైం వరకు మాట్లాడారు. అప్పుడు కూడా ముఖ్యంగా వాటి గురించే చెప్పారు.
“ఆయన మనసులో తినాలనిపించకుండా చేయకూడదా?” అంటే అలా చేయరు. ఆయనే అలా చేసేదానికి, బోడి మనం ఎందుకు? గురు చరిత్రలో

ఒకర్ని చేనుకు నీరు పెట్టమంటే వాడు ఎంత పెట్టినా కట్ట నిలవడం లేదు. వాడు చెవులు దాటించుకుంటూ మళ్ల వచ్చి గురువుగారితో : "కట్ట ఎంత చేసినా నిలవడం లేదు" అని ఏం చెప్పలేదు. ప్రాణం పోయినా ఆయన చెప్పింది చేసి తీరాలని తెగించి కట్టకి అడ్డు పడుకున్నాడు. చేనంతా నీరు పారాయి. గురువు వచ్చి లేవదీసి ఆశీర్వదించారు. ఏమి? వాణ్ని గురువు పంపించి చేయించుకోవడమెందుకు? ఆయన యోగ శక్తితో నీరు డైరెక్ట్ చేయలేడా? ఆయనే నీరు పెట్టుకోవచ్చుగా ! అంతోటి దానికి వాణ్ని పంపించడం ఎందుకు? అది కేవలం వాడి కోసమే ! అందుకని ఆయన ఏం చేయడు. మనమే ఆయన చెప్పింది చేయాలన్నా పట్టుదలతో ప్రాణానికి తెగించి చేయాలి. రెండోవాడికి ఒక దున్నపోతు, బండి ఇచ్చి ధాన్యం తెమ్మన్నాడు. వాడు "ఇంకో దున్నపోతు లేకుండా ఎలా చేయాలి గురువుగారూ?" అనీ "ఎవరి దగ్గర తీసుకు రావాలి? అనీ" ఏం ప్రశ్నించలేదు. ఆయనకు తెలియదా? ఇంకో దున్నపోతు బండికి కావాలని. వీడు ప్రాణం పోయినా గురువు చెప్పింది చేయాలనీ బురదలో బండి కూరుకుపోయిన లాగుతూ పడిపోయాడు. గురువు వచ్చి ఆశీర్వదించాడు. అలాగే మూడవ వాడిని "ఏదంటే అది తినద్దని", ఒక్కొక్కటీ కట్ చేస్తూ వచ్చాడు. వాడు గురువు వద్దని చెప్పింది మాత్రం మళ్ళా తినడం లేదు. చివరకు జిళ్ళేడి పాలు తాగితే కళ్ళుపోయి బావిలో పడితే గురువు వచ్చి లేవదీశాడు. గనుక ఆయనే యోగసక్తితో అన్నీ చేసుకోగలిగినా మానను ఉద్ధరించాలని మనకు కొన్ని చెప్తాడు. అవి ప్రాణం పోయినా చేయాలన్న పట్టుదలతో చేస్తే ఆయన కృప పొందుతాం.


నాయనా "నువ్వు వయస్సులో ఉన్నావు. కాబట్టి జిహ్వను కంట్రోల్ చేయకపోతే స్త్రీకి లోబడతావు. జాగ్రత్త. స్త్రీకి లొంగిపోతావు నాయనా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అందుకని చెబుతున్న. ఆయన చెప్పిన Ph.D. మాత్రం నువ్వు బాగా చేయాల్సిందే" అని అన్నయ్య కల గురించి అక్కడ వారికి చెప్పి "స్వామి ముఖమే, తొండం ఉంది, తోక ఉంది. తోక తెచ్చి ఈయన నెత్తి మీద పెట్టాడు (ఆపరేషన్ ముందర రోజు). ఆయన నిన్ను విఘ్నేశ్వరుడంతటి వాణ్ని చేస్తాడు (సర్వ శాస్త్రాలు నీ నోటిలో ఉంటాయి). ఆంజనేయస్వామి అంతటి బలాఢ్యుడ్ని చేస్తాడు ఫో!" అన్నారు. "ఫ్యూచర్ ఎలా ఉంటుందో కానీ నాకు అనిపిస్తోందమ్మా! గొలగమూడిలో ఉంచడానికి సాయిని ఇలా అన్నీ" చేయించాడు. నన్ను కూడా వీడు బాగా నలిపితే గానీ ఇక్కడ పడివుండదు అని అలా చేసాడు.

"మాయ మనలను దొంగ ఆకలి రూపంలో, తినాలి తినాలి అన్న కోరిక ద్వారా కబళిస్తుంది. ముదనష్టపు మాయ, దానిని చెప్పు తీసుకుని కొట్టినా నష్టం లేదు. ఎన్నాళ్లు ఆయన సమాధి రుద్దినా ఏం ప్రయోజనం? అది చేస్తున్నా ఈ ముండ మనసు ఏటో పోతుంది. మనుషులలోకి పోకుండా ఆయన సేవ చేస్తే అప్పుడు ఆయన మాయను తొలగిస్తారు. ఆ సేవ చేసేటప్పుడు మనసులో అన్యాయమైన ఆలోచనలో ఉండరాదు. మనకు వాసుదేవానంద సరస్వతి చెప్పినట్లు చెప్పాడా? అంటే మనకు మూట ఉంటే చెప్తాడు. అన్నింటికీ పుణ్యమే ప్రధానం. పుణ్యం ఉంటే ఆచరణయోగ్యం అయ్యేటట్లు చేస్తుంది. లేకుంటే ఈ పాప కర్మ ఎంతసేపటికీ వెనక్కి లాగుతూ ఉంటుంది. పుణ్యానికి మన టైం అంతా Pull Up చేసుకుని ఆయనకు మనసు-కాలము ఇస్తుంటే అదే పుణ్యం. అలా అని ఆయన మనకిచ్చిన పని తుంగలో తొక్కి "ఓం నారాయణ ఆదినారాయణ" అంటే పోరా ముండా కొడకా చెప్పింది చేయవు! అంటాడు. స్నానం టైం లో, దొడ్డికి పోయేటప్పుడు తినేటప్పుడు పళ్ళు తోము టప్పుడు త్రోవన

నడుస్తున్నప్పుడు పట్టుదలగా చేస్తుంటే, సిన్సియర్గా చేస్తుంటే ఆయన కృప కలుగుతుంది.

23-10-04: నిన్న సాయంత్రం నాలుగు గంటల బ్రహ్మం గారి మఠం లో సత్సంగానికి అన్నయ్య రాలేదు. అమ్మకు ధుని వద్ద కనిపించలేదు. అంతకుముందు ఎంతో బాధ-భయాలతో అన్నయ్య ఉన్నాడు. “ఎందుకు రాలేదు?” అని అమ్మ కంగారు పడుతోంది. సార్ “ఎక్కడో చరిత్ర చదవడం లో పడిపోయి టైం మర్చిపోయి ఉంటాడు” అన్నారు. అసలు ఆ కారణం ఏ మాత్రం ఊహించలేదు. సార్ చెప్పాక కూడా అదే అయి ఉంటుందని నమ్మకం కలగటం లేదు. 5 గంటల పైన సత్సంగం అయ్యాక మేము తిరిగి వస్తుంటే దారిలో అన్నయ్య ఎదురు వస్తున్నాడు. అయిపోయిందా! చదువుతూ ఉంటే టైం తెలియలేదు. ఇప్పుడు అడిగితే టైం 5:00 అయింది అన్నారు అన్నాడు.

విజయదశమి రాత్రి రాజై ఉండి బిచ్చగాని దుస్తులు ధరించే వాడే మంచివాడు. వేణుగోపాల్ కాళ్లు కడిగి నీళ్లు త్రాగినా పాపం పోదు ధర్మ నిరతికి. ఒక వర్కర్ కాలుచితికి పోతే అతను తన ఏటీఎం కార్డు తీసి ఇచ్చాడు. భార్య కారు కొనమన్నా కొనక పోవటం - ఆటోలో వెళ్ళ మనటం, కొడుకులు స్కూటర్ అడిగితే సైకిల్ ఇవ్వటం, ఉదయం టిఫిన్ చెయ్యకుండ డైరెక్ట్ లంచ్ చేయడం. వేణు ఇల్లు కట్టేటప్పుడు ఒక కూలివాని లాగా నేను కూడా కట్టడం- అతనికి కాకపోతే లక్షలుండి కార్లలో వచ్చే ముండా కొడుకుల కోసమా టైం స్పెండ్ చేసేది? Don’t Care for the world. go ahead as your will says. ఢిల్లీ ఔరంగజేబు చక్రవర్తి కుచ్చుటోపీలు కొట్టి

తన తిండిని సంపాదించుకున్నాడు, ప్రజలసొమ్ము తినకుండా. వెంకటాచలం రైల్వే స్టేషన్ లో టికెట్స్ ఇచ్చే అతను రెండు కిరోసిన్ లాంతర్లు పెట్టుకొనేవాడు. ఒక లాంతరు గవర్నమెంట్ వారిది, రెండవది అతని సొంతది. టికెట్స్ ఇచ్చేప్పుడు మాత్రమే గవర్నమెంటుది వాడుతారు. తక్కినప్పుడు తన లాంతారు పెట్టుకుని చదువుకుంటుంటాడు.

అడుక్కునే వారికి ఒక రూపాయి ఇవ్వటం కాదు. అది ఆ పూటకే. అలా కాక అతని కష్ట పరిస్థితి, అతని పేదరికానికి కారణం ఏమిటో కనుక్కొని దాన్ని తొలగించి అతనికి జీవనోపాధి కలిగించాలి. వాడు ఇంకా ఎక్కడ చేయి చాచకుండా ఉండేట్లు చేసినట్లవుతుంది. స్వామి మందిరం లో ఉదయం మూడు గంటలకు ఒకడు టీ తీసుకొచ్చి అమ్ముతాడు, గుడి చుట్టూ తిరుగుతూ. వాడు అసలైన కార్మికుడు. ఎవరి దగ్గర చేయి చాపకుండా కష్టంతో బ్రతుకుతున్నాడు. వాడు 3 గంటలకు అలా చేయాలంటే రోజూ 2 గంటలకే లేచి టీ పెట్టుకుని రావాలి.

“రాజైఉండి బిచ్చగాని దుస్తులు ధరించే వాడే ..” అన్నదానికి మాస్టారు ఉదాహరణ. ఆయన వేషం వేయడం కాదు. చద్ది అన్నం తినే వారు. ఇస్త్రీ లేకనే బట్టలు వేసుకునేవాడు (అమ్మగారు రానంత కాలం). ప్యాసింజర్ ట్రైన్ కే వెళ్లేవారు. అయితే అవసరం అయిన చోట ఖర్చు చేసేవారు. బుక్ రివ్యూ ఉండే పత్రిక 8 రూపాయలతో కొని ఒక్క నిమిషం చూచి పిల్లలకి అట్ట వేసుకొమ్మను అని వారికిచ్చేసేవారు.

విగ్రహం, మందిరాలు కట్టడాలలో ప్రతి ఇంటికి  భిక్షకు వెళ్లి వాళ్ళు ఏది పెడితే అది  తేవడం,  ఏమీ లేకుంటే వాళ్ళింటిలో గుప్పెడు మట్టి ఇమ్మని అదే బాబా గుడిలో వేయమన్నారు.

పోయినవారం ప్రసాద్, వెంకటేశ్వర రావులను నెల్లూరులో రెడ్డి తాతగారి అనుభవాలు సేకరించమని పంపి సేకరింపచేశారు. (నాలుగు రోజులు సెలవులలో ఆ పని పెట్టారు) .

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ

**సమాధి అనంతరం అనుభవాలు:**


**దమ్మపేట నాగేశ్వరరావు గారు తనకు శ్రీ స్వామి శ్రీ సార్  లో అనుగ్రహించిన స్వప్న అనుభవాన్ని ఇలా పంచు కుంటున్నారు** : సుమారు డిసెంబర్ 14, 2021 న శ్రీ సుబ్బరామయ్య సార్ స్వప్నంలో మాఊరిలోని వాణి అనే సత్సంగ సభ్యురాలిని చూపించి శ్రీ వెంకయ్య స్వామి యాస లో (మాటగా) ”అయ్యా ! ఆమెను ప్రదక్షిణాలు చేయమనయ్య !” అని చెప్పారు. ఇదివరలో వాణి ప్రతిరోజూ గుడికి ప్రదక్షణలు చేసేవారు. ఇప్పుడు చేస్తున్నారో లేదు తెలియదు. ఆశ్చర్యంతో మరురోజు వాణి గారి ని అడిగితే “వారి కుమారుని విషయమై ఎదో ప్రయత్నాలలో ప్రదక్షణలు చేయటం ఆగి పోయిమ్దని అలాగే అశ్రద్ధ అవుతోంది చేయటం లేదని” చెప్పారు.  శ్రీ సార్ ప్రసాదించిన స్వప్న దర్శన్నాన్ని, శ్రీ స్వామి సందేశాన్ని తెలియపరచి తప్పక చేయమని వారి సహాయం ఉంటుంది అని ప్రోత్సహించాను. వాణి మరల ప్రదక్షణలు కొనసాగిస్తున్నారు. శ్రీ సార్ నిత్యసత్యులు, సర్వజ్ఞులు, సర్వ ప్రేరాణాధికారి అయి మానను అను క్షణము కనిపెట్టి మాతృ ప్రేమతో నడిపించే తీరు ఎంత అద్భుతమో ఈ అనుభవములో చూశాము. శ్రీ స్వామి - సుబ్బరామయ్య సార్ అభేదులు అని నిదర్శనంగా కూడా ఈ అనుభవం మనకు ఉంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**శ్రీ వెంకయ్య స్వామి సన్నిధిలో రెండు మండలాలు (80 రోజులు) గడుపుతున్న చింతా లక్ష్మి నారాయణ గారు, వారి ధర్మ పత్ని చింత లక్ష్మి గారు తమకు శ్రీ సుబ్బరామయ్య సార్ అనుగ్రహించిన అనుభవాలను ఇలా పంచు కొంటున్నారు.**

ఈ రోజుల్లో లక్ష్మి గారికి రోజు ఆరతికి ముందు సాయి మాష్టర్ నిలయంలో కొంత సమయం ప్రదక్షిణలు చేయటం, గడపటం చేసేవారు. ఒక రోజు అచ్చట శ్రీ సార్ లెటర్స్ పుస్తకం ఓకే పేజి తెరచి సందేశం కోసం చూస్తే శ్రీ సార్ "మౌనము గూర్చి ఒక భక్తులు అడిగిన ప్రశ్నకు అంతరంగ మౌనము అవసరము, అది సాధించకుండా బాహ్య మౌనము మాత్రమే పాటిస్తూ పలకల మీద వ్రాయటం, సైగలు తో చెప్పటం మొ || వాని వలన ప్రయోజనము లేదు " అని చెప్పిన పేజి తెరుచు కుంది. ఇది వరలో లక్ష్మి గారు తరచూ బాహ్య మౌనము పాటించే వారు. చిత్రంగా అది వారి అలవాటును సంస్కరిస్తూ - సంస్కారానికి తగ్గ సందేశం కావటంతో ఆశ్చర్యము- ఆనందము కలిగాయి.

అలానే మరో రోజు ఆరతి ముందు ప్రదక్షిణాలు అయ్యాక పెద్దగా ఇంటికి వెళ్ళాలి అనిపించక ఆరతి కి ఉండిపోయారు. ఆ రోజు ఆరతి సమయంలో శ్రీ మాష్టరి ఫోటో కేసి చస్తూ ఆరతి ఇస్తున్న వీరికి శ్రీ మాష్టారి ఫోటోలో క్రమంగా శ్రీ సార్ ముఖము - దర్శనము లభించింది. ఆరతి సమయములో చాలా సేపు ఇటు సాయి మాష్టార్ నిలయం పీటం పై ఉన్న మాష్టారి ఫోటో క్రింద ఉన్న శ్రీ సార్ ఫోటో ఒకేలా ఉన్నాయి. వీరు భోతికంగా సేవించుకొన్న వారి గురువైన మాష్టారికి శ్రీ సార్ కూ భేదం లేదు అని తెలిపినట్లు ఉంది ఈ అనుభవం.

గతంలో ఒక భక్తురాలికి "గొలగమూడి లోని సాయి మాస్టర్ నిలయంలో వెంకయ్య స్వామి వారి ఫోటో కదా మధ్యలో ఉండవలసినది, భరద్వాజ మాష్టారి ఫోటో ఎందుకు మధ్యలో ఇంపార్టెన్స్ ఇచ్చేట్లుగా ఉంది ? అనుకుంటే ఒక వెలుగు శ్రీ స్వామి నుండి శ్రీ సాయి నాధుని ఫాటోకు తరువాత శ్రీ మాస్టారి ఫోటోలో లయం అయ్యి నట్లు దర్శనం అయ్యింది." దీనితో ఆ ముగ్గురు అభేదులు అయిన పరమాత్మ స్వరూపమే అని నిరూపణ అయ్యింది.

పై అనుభవాలతో శ్రీ సుబ్బరామయ్య సార్, మాష్టారు, స్వామి, సాయి అభేదులై శ్రీ సాయి మష్టర్ట్ నిలయంలో కొలువుఉన్నారని, కొలువుండి భక్త రక్షణ, మార్గ దర్శకత్వం చేస్తున్నారు అని తెలుపుతున్నాయి.

**శ్రీ భరద్వాజ మాస్టారికి సన్నిహితులైన స్వామి భక్తులు ఇలా చెపుతున్నారు:**
సుబ్బరామయ్య గారు B.SC B.ED , స్కూల్ టీచర్ ఆయనకు ఏమాత్రం ఆభిజాడ్యం ఉండేది కాదు. ఆయన ఎటువంటి పని అయినా చేసేవారు. ఆయన ఒక మాట అంటే వెంకయ్యస్వామి ఆ మాటను నిజం చేయిస్తారు. ఉదాహరణకు

1. కొన్ని కారణాల వల్ల నా తప్పు లేకపోయినా నన్ను బ్యాంకునుండి సస్పెండ్ చేశారు. నేను ఇంట్లో పూజలు ఒక 11 నెలలు చేశాను. ఆ సమయంలో నా కొడుకు గొలగమూడిలో వెంకయ్యస్వామిని దర్శించుకొని సుబ్బరామయ్య గారిని కలిసాడు. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నా సస్పెన్షన్ గురించి చెప్పారు. వెంటనే సుబ్బరామయ్య గారు “మీ నాయనని గొలగమూడికి వచ్చి ఉండమని. నెల రోజులలో ఆర్డర్లు వస్తాయి” అని చెప్పారు. నేను ఆయన మాట ప్రకారం వెళ్లి ఉంటే 30 వ రోజుకి ఆర్డర్లు వచ్చాయి.
2. సుబ్బరామయ్య గారు ఒకరోజు ఫోన్ చేసి “గొలగమూడిలోని మీ స్థలం ట్రస్ట్ కు ఇవ్వండి “ అని అడిగారు. నేను ఆ స్థలం మా అబ్బాయిది. ఒక మాట అడిగి చెప్తాను అనేసరికి సార్ చిరుకోపంతో ఏ నువ్వు చెపితే ఇవ్వనంటాడా” అంటూ “ఇప్పటికే కోట్లు ఉన్నాయి ఈ స్థలం ఇవ్వమను” అని ఫోన్ పెట్టేసారు. నా కొడుకుని అడిగిన వెంటనే ఇచ్చెయ్యమన్నాడు. అలానే సార్ కి ఆ స్థలాన్ని ఇచ్చే అదృష్టం కలిగింది. దాని తర్వాత నా కొడుకుకి కోట్లు కలిగాయి. సుబ్బరామయ్య గారు అన్నవి జరిగాయి.


**నిత్య సత్యులైన శ్రీ సార్ మనల్ని అహర్నిశలూ ఎలా కనిపెట్టుకుని కాపాడుతున్నారో, "సర్వ ప్రేరణాధికారి గా " నడిపిస్తున్నారో బట్టు శ్రీరామకృష్ణ తన అనుభవాల ద్వారా ఇలా తెలియ చేస్తున్నాడు:**

బట్టు శ్రీరామకృష్ణ:

1. గత 2-3 సం|| గా మా అమ్మ తనకు ఛాతిలో పట్టేసినట్లుగా ఉందని గుంటూరు లో నే cardiologist లని కలవడం, వాళ్ళు ఇచ్చిన మందులు వాడటం జరుగుతోంది. 2021 సెప్టెంబరు లో ఒకసారి బాధ కొంచెం ఎక్కువై భయపడింది కూడాను. అక్కడి వాళ్ళు ఆంజియోగ్రామ్ చేయించుకోమని సలహా ఇస్తూ ఉంటే, అక్కడి కంటే చెన్నై లో చేయిస్తే better అని Chennai లో మా ఇంటికి తీసుకువచ్చాను. ఇక్కడి Porur-Ramachandra హాస్పిటల్ వాళ్ళు కూడా Master health checkup చేసి ఆంజియోగ్రామ్ చేయిస్తేనే మంచిది అని సలహా ఇచ్చారు. దీపావళి వెళ్లిన మరునాడు (5 Nov, శుక్రవారం) ఉదయం ఆ డాక్టర్ గారికి ఫోన్ చేస్తే, మొదట వచ్చే వారం చేద్దాం అని, మళ్ళీ ఎందుకో గాని, "మీకు ఇష్టమైతే రేపే చేసేద్దాం" అన్నారు. సార్ పటం వైపు చూస్తే "Yes" అన్నట్లు అనిపించింది. అన్ని పనులూ general గా 'చూద్దాం లే, మెల్లగా చేద్దాం లే ' అని వాయిదా వేసే అలవాటు ఉన్న నేను, కేవలం సార్ YES చెప్పారని మాత్రమే, కొంత అయిష్టం గానే హాస్పిటల్ కి వెళ్లి మా అమ్మని అడ్మిట్ చేశాను. మరురోజు ఉదయం 8 గం|| ల కు ఆ డాక్టర్ గారు angiogram చేసేసి heart valves శుభ్రం గా ఉన్నాయి, ఎటువంటి ఆపరేషన్ అక్కర్లేదు, ఇప్పటి దాకా వాడుతున్న మందులు కూడా ఆపేయండి అని, కేవలం బలానికి, etc., కొన్ని మందులు మాత్రం వాడమన్నారు. అది ఎంత గొప్ప relief అనేది మాటలలో చెప్పలేను. ఆ రోజే డిశ్చార్జ్ అయి ఇంటికి వస్తూ ఉన్నప్పుడే మెల్లగా వర్షం మొదలైంది. ఆ రోజు నుండి దాదాపు ఒక నెల పైనే చెన్నై ని వర్షాలు ముంచెత్తినై. నా ఇష్టాయిష్టాల తో సంబంధం లేకుండా కేవలం సార్ వెళ్ళమన్నారన్న ఆదేశం follow అవటం వల్ల, ఎంతో హాయిగా హాస్పిటల్ పనులు పూర్తి చేసుకుని, క్షేమంగా ఇంటికి చేరుకున్నాము. లేకుంటే ఈ రోజు వరకు angiogram చేయించటం








కుదిరేది కాదు. అంతే కాకుండా మేము హాస్పిటల్ లో ఉన్నప్పుడు నా భార్య కి ప్రేరణ పెట్టి మా terrace రూమ్ క్లీన్ చేయించడం వల్ల, అది నా ఆఫీస్ రూమ్ గా మాత్రమే కాకుండా వర్షాల టైములో బట్టలు ఆరేసుకోడానికి కూడా ఉపయోగ పడుతోంది. ఇంకా జాగ్రత్త గా గమనిస్తే, మా పక్క అపార్ట్మెంట్ వాళ్ళ కోసం వచ్చిన electrician మా ఇంటికి వచ్చి geyser repair చేయడం వల్ల ఈ వర్షా కాలం లో కూడా ఏ ఇబ్బంది లేకుండా హాయిగా ఉన్నాము అంటే అది కేవలం సార్ కృపే. ఈ లీలలు టైపింగ్ చేస్తున్న ప్రస్తుత టైం (17-Jan-2022) కి కూడా మాకు చెన్నై లో భారీ వర్షం కురుస్తోంది.

2. ఒక వ్యక్తి నాకు రూ.15,000/- ఇవ్వవలసి ఉంది. దాదాపు ఒక సంవత్సరం పైనే గడిచి పోయింది. నేను ఎప్పుడు గట్టిగా అడుగుదాం, కోపం గా మాట్లాడదాం అనుకున్నా సార్ 'వద్దు' అన్నట్లు అనిపించేది. ఇక లాభం లేదని, 2021 March లో సార్ తో 'జూన్ 30వ తేదీ గడువు. ఆ రోజు కల్లా నా డబ్బులు ఇప్పించండి. లేదంటే నేను ఆ వ్యక్తితో గట్టిగా మాట్లాడతాను. అప్పటి దాకా నాకు ఇష్టమైన ice cream తినను అని నియమం పెట్టుకుని" ఎదురు చూసాను. చిత్రంగా ఆ వ్యక్తి కరెక్ట్ గా 30-Jun-2021 న నా 15,000/- నాకు transfer చేసేసాడు. సార్ మాట వింటే, ఇక మనకి దేనికీ worry ఉండదు.

3. అలాగే మా ఎదుటి flat వాళ్లతో కొన్ని విషయాలు మాట్లాడదాం అనుకున్న చాలా సార్లు సార్ నన్ను ఆపేసారు. తరువాత ఒక రోజు నన్ను ప్రేరేపించి వాళ్లతో మాకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ప్రేమగా, మెల్లగా అర్థం అయ్యేట్లు చెప్పేలా చేశారు సార్. దాంతో ఆ ఇబ్బందులు అన్ని పోయాయి అని వేరే చెప్పాలా.

4. 2021 సెప్టెంబర్ లో అత్యవసరం గా మా అత్త గారిని చెన్నై నుండి మంగళగిరి తీసుకు వెళ్లాల్సి వచ్చింది. Direct ట్రైన్ దొరకనందున తెనాలి లో ట్రైన్ దిగి బస్సు స్టాండ్ వైపు నడుస్తూ, "విజయవాడ బస్సు ఎక్కుదామా, మంగళగిరి బస్సు ఎక్కుదామా, ఏది ఎక్కినా మేము వెళ్లాల్సిన చోటికి చుట్టూ


తిరిగి పోవలసి వస్తుందే,... లేకుంటే వడ్లపూడి flyover దగ్గర దిగి ఆటో ఎక్కుదామా" అని బుర్ర బద్దలు కొట్టుకోబోయి, ఇంతలో "శ్రీ మాష్టర్ గారి బోధామృతం లో ఆలోచనలు అనవసరం, సర్వం ఆయనే నడిపిస్తాడు" అని చదివింది గుర్తు వచ్చి, "మీ ఇష్టం గురుదేవా" అనుకుని మెల్లగా నడుస్తున్నాను. "సర్వం నీ దివ్య కళా మయం..." అన్నట్లు ఒక car వచ్చి మా పక్కన ఆగటం, అదే రూట్ లో పోతున్నామని చెప్పి మమ్మల్ని ఎక్కించుకుని నేరుగా మేము చేరాల్సిన చోటు దగ్గరే దిగబెట్టటం జరిగింది.

5. 2021 లో సార్ ఆరాధన కి 'A Day with SIR' అని ప్రోగ్రాం చేద్దాం అని సాయి, ఇంకా మిగతా సభ్యులు అనుకుంటున్నారు. As usual గా, నాకు ఎందుకులే అని పట్టించుకోలేదు. కానీ ఒక రోజు తెల్లవారు ఝామున చిత్రాతి చిత్రంగా సార్ నాకు ప్రేరణ పెట్టి, ఒక outline వ్రాయించారు. దాన్ని వినిపించగానే అందరూ బాగుంది అన్నారు. అది పూర్తి చేసి rehearsal చేస్తే, అంత గొప్పగా రాలేదు. ఒక దశలో ప్రోగ్రాం మార్చేద్దామా అని కూడా అనుకున్నాము. కానీ సార్ స్వయంగా నా చేత ఇది చేయిస్తున్నారు, ఖచ్చితంగా బాగా చేయిస్తారు అని గట్టిగా అనిపించి, ప్రసాద్ తో ధైర్యంగా ఆ ప్రోగ్రాం బాధ్యత నాకు వదిలేయమని చెప్పాను. నిజానికి final script ఆ ప్రోగ్రాం start అయ్యే సమయానికి కూడా రెడీ కాలేదు. అయినా ఆ ప్రోగ్రాం ఎంతో గొప్పగా సక్సెస్ అయ్యి "సార్ తో మాకున్న దివ్య స్మృతులను కొన్నిటిని, మళ్ళీ అందరి మనో: ఫలకాలు పై ముద్రించింది" అనే చెప్పాలి. కొసమెరుపు ఏమిటంటే అప్పటి వరకూ "Senior Engineering Manager" గా ఉన్న నా office designation నా ప్రమేయం లేకుండానే "Program Director" గా మార్చబడటం.


6. 2021 December 21వ తేదీ ఉదయం సార్ ఆడియో ఫైల్ ఒకటి casual గా విన్నాను (audio link కూడా ఈ magazine లో పైన ఇవ్వబడింది). ఆ ఆడియో ఎందుకో తెలియకుండానే మళ్ళీ మళ్ళీ వింటూ ఉండి పోయాను. అందులో "income tax ఖచ్చితం గా గవర్నమెంట్ కి కట్టాలని, లేకపోతే రాజద్రోహం చేసినట్లు అని, అట్లా కూడబెట్టిన డబ్బు hospitals కి ఖర్చు పెట్టాల్సి వస్తుంది అని,... అంతే కాకుండా సార్ ధర్మం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కోసం నిలబడి, కరెంట్ మీటర్ పెట్టినదాక connection కూడా తీసుకోకుండా strict గా ఉండటం వంటివి" వివరించారు. ఇది విన్న తరువాత, నేను income tax విషయం లో convenient గా చేస్తున్న తప్పులన్నీ నా కళ్ళ ముందు కనిపించాయి. దాంతో నాకు గుర్తు వచ్చినంత మేర, మొత్తం tax కట్టేసి హాయిగా ఊపిరి పీల్చుకున్నాను. ఇదంతా income tax returns filing కి 10 రోజులు ముందు జరగటం ఎంత చిత్రమో చుడండి.

ఇవన్నీ సార్ నాకు ప్రసాదించిన ఎన్నో లీలల్లో.. నేను గుర్తించ గలిగి, గుర్తు పెట్టుకుని వ్రాసుకున్న వాటిల్లో కొన్ని మాత్రమే. నిజానికి సార్ అహర్నిశలు "నేను నిన్ను అనుక్షణం గమనిస్తూ, రక్షిస్తూ, నడిపిస్తున్నాను. కనుక, అనవసరమైన చెత్త ఆలోచనలు వదిలి వేసి, సంపూర్ణ శరణాగతి చేయి" అని హెచ్చరిస్తున్నారు అనిపిస్తుంది.

## సార్ లెటర్స్

### 25-11-2003 న Sampath కి : నియమపాలన కు - శరణాగతి

ఓం

గొలగమూడి
25-11-2003

Dear Sampath !

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ మీ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. ఒక్కరోజు నియమం తప్పిందని ఏమీ బాధపడవద్దు. అలా తప్పినట్టు చేసింది - ఆ పరమాత్మే గదా! నేను చేస్తాను అనే భావం మన అహంభావం సూచిస్తుంది. నా చేత నీవే చేయించు ప్రభూ అనే శరణాగతి రావాలని శ్రీ స్వామి వారు ఇలా చేశారు. **ఇదే కాదు ఏదైనా**

**తమరు చేయిస్తేనే చేయగలను. ఓ సర్వ ప్రేరణాధికారివైన ఓ తండ్రీ! నీకు ప్రీతికరమైన పనులు చేసేటట్లు నన్ను ప్రేరేపించు. నాలోని ఈ అహంకారాన్ని సమూలంగా నాశనం చేయమని ప్రార్థించమని ఈ సన్నివేశం ద్వారా నీకు శ్రీ స్వామి వారు బోధిస్తున్నారు. అలా చేసి స్వామి వారి కృప పొందవలసినది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## 6.7) సాయి సుబ్రహ్మణ్యంకి : చెడ్డ లక్షణాలు పోగొట్టుకోవటానికి ఏ ప్రయత్నం ఎలా చేయాలో

శ్రీ సాయినాథాయ నమః

ఓం

గొలగమూడి


Dear Sai!

"ఒక్క చెడ్డ లక్షణం మిగిలి ఉన్నా మిగిలిన అన్నింటినీ ప్రజ్వలింప చేస్తుందని, వాటిని తొలగించు కోవటానికి చేసే ప్రయత్నం దానికి అడుగడుగునా ఆయన సహకారం అలా అలా ఇంకా ఉధృతం కావటం ఎందుకు సాధ్యం కావటం లేదు ?" అని వ్రాశావు.

**నిత్యం శరీర వ్యాయామం అవసరం**. అవసరమంటే పహిల్వానులా కసరత్తు వంటిదని తలచకు. **సూర్య నమస్కారాల వంటివి తప్పనిసరిగా ఉండాలి**. మాస్టారు చేయలేదు అని చెప్పవద్దు. వారు సాయి వద్ద సమాధి స్థితి పొందక ముందు వ్యాయామం చేసారు. Ph.D. వారికి చక్కగా వివరించే కుశలత లేదు. అవసరం అని మాత్రం గట్టిగా చెప్పగలను. అది అనుభవం నేర్పిన పాఠం.









Job నుండి 6.30 గంటలకు వస్తే తిరిగి 9 గంటల వరకు గుడి, Mess, సరుకులు, ఏదో తిరుగుతూ 2½ గంటలూ పాడు చేసు కోవడమేనా?

**మన కళ్ళ గుండా, చెవుల గుండా, స్పర్శ ద్వారా, శ్వాస ద్వారా ఎంత లౌకికం మనకు చుట్టుకుంటుందో బాగా యోచించు.** నిన్నునీవు సంఘంలోని ఇతరులతో పోల్చుకుంటే ఇక ఎప్పటికైనా వాళ్ళ లౌకిక స్థాయి నుండి బయట పడలేవు. సరుకులు మనిషి ద్వారా తెప్పించుకుని నీ వంట నీవు తిను. సర్వం సమకూడుతుంది. కొత్త రకం Instrument వచ్చింది. అన్నం, కూర రెండు గిన్నెలలో పెట్టి తగిన నీళ్ళు పోసి స్విచ్ వేసి వదిలేస్తే ఉడకగానే అదే auto systesm ప్రకారం ఆరిపోతుంది. మరొక బటన్ on అయి కొద్ది పాటి వేడి ఉండి, మనం ఎప్పుడు తిన్నా వేడిగా ఉంటుంది. రుచులు పాకాలుగా తినడం తగదు. **శరీరానికి శక్తే కానీ, రుచికి తినరాదు. Food విషయం జాగ్రత్త. అప్పుడు మన సాధన ఉధృతం అవుతుంది. Practical గా చేసి చూడు**.

**ఇంద్రియాణాంహి చరతాం యన్మనోను విధీయతే**

**తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నవ మివాంబసి**

అన్నారు గీతలో. **ఇంద్రియములలో చరించు మనస్సు యొక్క ప్రజ్ఞ హరించబడును. ఎలాగు? పడవ యొక్క వేగము గాలి చేత హరింప బడినట్లు.**


మామిడి పండు మానేస్తాను. స్వీటు మానేస్తాను అని లోపల చివుక్కు మంటూ వదలటం కాదు. ఆకలికి మందుగా భగవంతుడు ఇచ్చింది ఆయన ప్రసాదంగా తినాలి.


**ఆహారానికి హృదయపూర్వకంగా నమస్కరించి ఎన్నో జీవుల కృషి ఫలితంగా సమకూర్చావు. ఆ జీవులన్నీ తమరే. మరి నీకు ఋణపడకుండా ఏమి చేసి ఋణ విముక్తుడనవ్వాలో అలా నడిపించు అని ఏమి తిన్నా తాగినా ప్రార్థిస్తుండు. దిల్ కే బాత్ గా వుండాలి దిమాక్ కే బాత్ గా వుండ రాదు.**

సత్సంగం మన ఉన్నతి కొరకే. ఇతరులను బాగు చేసేందుకు కాదు అనే లోపల ఎరుకతో ఇతరులకు చెప్పడం తప్పు కాదు. ఆయన పంపిన వారికే చెబుతాము.

"వ్యామోహాల వల్ల నిర్దుష్టమైన ఆచరణ లేకుండా పోతుంది ?" అన్నావు.








**ముందు ఆశయం గట్టిగా నిర్ణయించుకోవాలి. లౌకికంగా లక్షలు గడించి అనుభవించడమా! లేక ఆత్మశాంతి, తృప్తి, ఆనందమా మనకు కావలసినది అనేది నిర్ణయించుకొని తక్కిన వ్యామోహాలన్ని మన మార్గంలోని ముండ్ల కంపలని గుర్తించి దూరంగా (ఉండే) తొలగించుకుంటూ జాగ్రత్తగా పోవాలి**. దానినే వివేకము, వైరాగ్యము అన్నారు. **వివేక, వైరాగ్యాలే వ్యామోహాలను నిర్మూలిస్తాయి**. ఇక మార్గమే లేదు. **సాయి కృప చూపినా కాని, వివేక వైరాగ్యాలు లేకుంటే ఆ కృపను నిలుపుకోలేము. అందుకే మాస్టారు నీ జోలికి చిల్లి లేకుండా చూచుకో అన్నారు**. **అంటే మనలోని బలహీనతలను రూపు మాపుకో అన్నారు**.

“(నా) Professor ను motivate చేయడం నా సేవలో భాగం” అనుకోకు. అది నిష్కామ కర్మ – సాయినే మన చేత అలా చేయిస్తున్నాడు అనుకో. ఎప్పుడూ ఫలితం ఆశించకూడదు. బాబా ఇష్టం ఉంటే త్వరగా అవుతుంది. లేకుంటే మనం ఎంత ప్రయత్నించినా కాదు. **ప్రయత్నం – తీవ్ర ప్రయత్నం మాత్రమే మన ప్రధమ కర్తవ్యం అని సాగుతూ ఉండు.**

ఉదయప్రార్థన పొడుగు చేయవద్దు. శ్రీ మాస్టారు వ్రాసిన ప్రార్థన majority of people కొరకు. గట్టి పట్టుతో సాగే వారికి ఒకే ఒక్క మాట చాలు. **“నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభూ. మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. మా బహిరంతరముల యందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలను తు||చ|| తప్పకుండా పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ**” అని క్లుప్తంగా చెప్పుకో. హృదయపూర్వకంగా చెప్పు. **ఆ ప్రార్థనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు, doubtలు అన్నీ వారికి విన్నవించుకో. అది living ప్రార్థన.** అంతే కానీ ఉదయ ప్రార్థన అంతా stereo type లో చెప్పుకున్నందుకు లాభం ఏమిటి ? Paracetamol, Paracetamol అని ఎన్ని మార్లు అనుకున్నా జ్వరం తగ్గదు కదా!

జీవితలక్ష్యం ఏర్పరచుకోవటంలో పూర్వ జన్మ సాధన, ఈ జన్మలో పూర్వం చేసిన సాధన బాగా పని చేస్తాయి. సాయి సర్వ సమర్ధుడు – ఇది తిరుగులేని సత్యం – మనం ఒక్క అడుగు వేస్తే వారు పది అడుగులు మనవైపు వేస్తారు. ఒక్క అడుగు వేసే హక్కు మన కిచ్చారు. మనం ఎటు అడుగు వేస్తే అటు తాను 10 అడుగులు వేస్తారు. జీవిత లక్ష్యం ఎంచుకునే

స్వేచ్ఛ మనకే ఇచ్చారు. **జీవిత లక్ష్యం సాధించేందుకు మన జీవిత విధానం సరి అయినదిగా ఉండాలి. ఆధ్యాత్మికత, ఆత్మానందం, తృప్తి, శాంతి అనేవి కావాలంటే మొదట మనం బానిసలుగా ఉండకూడదు.** 50 వేల రూపాయలు నెలకు జీతం. రాత్రి పగలు విధ్యుక్త ధర్మ నిర్వహణలో తలమునకలు అవ్వటం. ఇలాంటి జీవితానికి డబ్బు ముఖ్యం, మన స్వేచ్ఛ అమ్ముకున్నాడు అన్నమాట. అందుకే మాస్టారు కలెక్టర్ పని బంగారు సంకెళ్ళు అని బడి పంతులు అయ్యారు. వచ్చిన ఉద్యోగం వదిలేశారు. మన టైం మన సాధనకు ఉండాలి. మన మీద పెత్తనం చలాయించేవారు ఉండకూడదు. **అన్నానికి చేయి చాచకుండా ఉద్యోగం** మాత్రమే కాని మన Research తోనే ప్రజా క్షేమం ఉంది అనుకోకూడదు. ఈ Research లు అన్ని లేనప్పుడు ప్రజలు సుఖ శాంతులతో లేరా?? Research లు చేసి కొత్త కొత్తవి కనుక్కొని కొత్త జబ్బులు వచ్చాయి.

**అసలు జీవిత ధ్యేయం – జీవిత లక్ష్యం ఏమిగా ఉండాలంటావు ?**

**నాకు తెలిసినంత వరకు మనలను ఈ విధంగా పుట్టించి పెంచి పోషించిన భగవంతుడు మన నుండి కోరేది ఏమిటి? మన కాలము, మనస్సు మాత్రమే!**

మనస్సులో ఆలోచనలు రాకుండా సాధన చేసేందుకే కాలం ఇస్తున్నాము. ఈ సాధనకే మన లక్ష్యం పరిమితమై ఉండాలి. ఈ లక్ష్యం దృష్టిలో పెట్టుకొని job చూసుకోవాలి. Job చేస్తూ వ్యామోహాలకు గురి అయితే నిచ్చెన మీద నుండి క్రింద పడ్డట్లే! ఎవరో బాటకావు బచ్చా మారుతి కార్లలో తిరుగుతూ చాలా turn up చేస్తున్నట్లు కనపడితే అది మంచిదనుకోవటం వ్యామోహము.

ఒక కోనేటిలో ఒక రాయి వేస్తే దాని నుండి పుట్టిన అలలు కోనేరంత వ్యాపించినట్లు మనం ఒక చోట కూర్చొని ధ్యానం చేస్తే దాని ప్రభావం విశ్వమంతా ఉంటుంది అంటారు మాస్టారు. T.V. మెకానిజాలు వివరించగల మీకు నేను ఏమి చెప్పగలను?

**ఆయన సర్వ సమర్థుడు – సర్వ ప్రేరణాధికారి.**

**మనం ఒక్క అడుగు వేయడంలోనే మన ధర్మం ఉంది. ఆ తర్వాత వారు మనలను నడిపిస్తారు.** ఆ ఒక్క అడుగు బాబా కోరినట్లు వేస్తామా! లేక MAJORITY OF MASS వేసినట్లు వేస్తామా అనేది COUNT అవుతుంది.

జీవితధ్యేయం ఏర్పరచుకొనడంలో అహంకారంతో కూడిన కర్తృత్వం ఉంటుందని తలచకూడదు. ”బాబానే మనకు సరైన లక్ష్యం (ధ్యేయం) ఏర్పరచమని హృదయ పూర్వక ప్రార్థన” చేస్తే సరి.

బాహ్య పరిస్థితులను మనం మలచుకోవడం ఏమిటి? నేను sub inspector పనిలో చేరి బాహ్య పరిస్థితులను ఏమి మలుస్తాను? Nature of job selection లో చూచుకో. **నా మనస్సు, కాలము నీకు సమర్పించేటట్లు చేయమని బాబాను ప్రార్థిస్తే అన్నీ ఆయనే చూస్తారు**.

డబ్బు నిల్వచేయడ మనేది సాధకుని స్థితి ఏ మెట్టులో ఉంది అనే దాన్ని బట్టి ఉంటుంది. లౌకికులకు ఒక సూత్రం, గృహస్థులకు ఒక సూత్రం, సన్యాసులకు ఒక సూత్రం. మను ధర్మశాస్త్రం సంపాదించి చదువు. బాబా మీద ఉండే విశ్వాసాన్ని బట్టి ఎంత దాచి పెట్టాలి అనేది ఉంటుంది. బాబానే చెపుతారు కదా? నా లాంటి వారి సలహా ఎందుకు? సర్వజ్ఞులైన సాయిని, మాస్టారిని అడగాలి.

**సదోపవాసం చేస్తున్నందుకు చాలా సంతోషం.**

శ్రీ సత్యసాయి గారిని గురించి నీ భావన correct గానే ఉంది. శ్రీ మాష్టారు కూడా అలానే చెప్పేవారు. “నేను సాయిని అనే మాట ఒక్కటి తప్పితే మిగిలిన అన్నింటిలోను వారు మనకు మార్గదర్శకులు” అనేవారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో,

మీ పె. సుబ్బరామయ్య.

ఇక్కడ మిలిటరీ స్వామి స్వర్గస్తులయ్యారు. సాయినాధుని భక్తులలో మహల్సాపతి, శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులలో పోలిరెడ్డి గారు

దేహత్యాగం చేసినట్లు చేశారు. మార్చి 24వ తేది మద్రాసులో తన సొంత రూమ్ లో పదిమంది మిత్రుల ఎదుట వారు ధ్యానం చేస్తూ శరీరం వదిలారు. శ్రీ స్వామివారి కోసం వారు గొలగమూడిలో ఉండేవారు. Latrine, బాత్రూం లేదు. ఇంటి గోడలు 4 అడుగులు ఎత్తు. **ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించాడు, గనుకనే వారికి ఉత్తమంగా శరీరం త్యజించే భాగ్యం కలిగింది.**

పె. సుబ్బరామయ్య.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

05-06-2005 న సాయి కి: అంతా స్వామి నడిపించినట్లే నడవగలుగుతాము

గొలగమూడి,
05-06-2005

Dear Sai!

శ్రీ స్వామివారి దయ వలన నీ చదువు బాగా సాగాలని ప్రార్థిస్తున్నాను. మీ ఎరుక లేకుండా మీ రిజల్యూషన్ లేకుండానే మరలా లక్ష రూపాయలు నెలసరి వడ్డీ ఇచ్చేటట్లు శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ పేరుతో వేశాను. ప్రతి నెలా వచ్చే వడ్డీ మదర్ థెరిసా అనాథాశ్రమానికి ఇవ్వాలనుకున్నాను. రేపు మీరు వచ్చినప్పుడు ఫిక్సిడ్ డిపాజిట్ వేసే ఫారాల మీద అమ్మ సంతకాలు పెట్టాలి.

చూచావా సాయి. మనం అనాథాశ్రమం కట్టాలంటే అది వీలు కాకుండా మదర్ థెరిసా ఆశ్రమాన్ని అనాథాశ్రమంగా చేశారు. ప్రతిదీ ఇలాగే ఉంటుంది. మన ఇష్టాఇష్టాలు లేకుండా వారు నడిపించినట్లే

నడవగలుగుతాము. అయితే ఆ బాట కష్టంగా ఉంటుంది. ఎందుకని? మనకు ఇష్టాఇష్టాలు పోలేదు కనుక. వాటిని ఆ మహనీయుడు వదలకొట్టేంత వరకు విశ్రాంతి లేకుండా వెంటపడుతూ మనలను నడిపిస్తుంటారు. కనుక ఇష్టాయిష్టాలు వదలి వారు నడిపించినట్లు ఆడుతుంటే వారికీ శ్రమ ఉండదు మనకు కష్టం ఉండదు. అదే అన్నమయ్య పాడిన పాట. ఓ దేవాదిదేవా మా ఆటపాటలతో మిమ్ము మెప్పించవలేనేగానీ మోక్షమిమ్మని మిమ్మడగ తగదు. అంటే అర్థం ఇప్పుడు శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్టు నడిచే తీరు అదే.

నీ చదువులో వారు నిన్ను నడిపించే పద్ధతే అది. నీవు ఏమీ అధైర్యపడకుండా, చింతకు తావివ్వకుండా, Tension లేకుండా నడక సాగించడమే కావలసినది. మనం తప్పు చేయాలన్నా చేయలేము. ఆ కరుణామయుడు తన నాలుగు చేతులతో మనలను రక్షిస్తుంటాడు. మిమ్ములను గొలగమూడికి ఈడ్చిన ఆ మహనీయుని సామర్థ్యము ఏమని చెప్పగలము? నీకు PhD సీటు Roorkee లో వస్తే గొలగమూడికి రాలేవు కదా ! అందుకే మద్రాస్ లో వేయించాడు. ఋణానుబంధాలు తీరాలి. నీటి ఋణం, నిద్ర ఋణం అని ఊరక అనలేదు. అమ్మ ను ఓర్పు వహించి జాగ్రత్తగా దైవ స్మరణ చేయమని చెప్పు. ఎంతో గొప్ప అదృష్టం.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

# మహాత్ముల వాక్యాలు

Sri Sir Speech Audio Transcript:

ఒక head మాస్టర్ మొగుడు పెళ్ళాం వచ్చారు. “అక్కడ ఉండి యజ్ఞం చేస్తామని డబ్బు కట్టారట. యజ్ఞం చేస్తే అంతా పోతుందట. చేస్తే అంతే ! ఇంకేమీ లేదు, అంతా వచ్చేస్తుంది, అయిపోతుంది. అక్కడ సీట్ రిజర్వేషన్ అయిపోతుంది” అనుకుంటారు. హెడ్మాస్టర్ టాక్స్ కట్టడం గొడవ అంటున్నాడు. కట్టక్కర్లేదు అని టాక్స్ కట్టడు.

వేణుగోపాల్ కు 20 వేల రూపాయలు జీతం, పది వేలు టాక్స్ కుపోతుంది. సగం టాక్స్ కే. కట్టకపోతే సాయిబాబా కొడతాడని భయం. జెన్యూన్ గా చేసే దానికి గుర్తు ఏమిటి ? అంటే అది. అదన్నమాట.

టాక్స్ (తప్పించ్చు కోడానికి) వీడు దొంగ లెక్కలని రాస్తే సరి. నాకు వెహికల్ ఉంది, నేను ఇది చేశాను, అది చేశాను, ధర్మం చేశాను, అని దొంగ లెక్కలు అని రాస్తే, ఆడిట్ అని పెట్టుకుని ఆడిటర్ ను పెట్టుకొని ఏడిస్తే “సాయిబాబా చెప్పుతో కొడతారు” అని భయం. ఎంత నీ జీతం 20 ఆ, 30 ఆ అంటిని. ఏమి సార్ నా చేతికి వచ్చేది 10 వేలే. సర్టెన్ ఎమౌంట్ దాటితే టాక్స్ కట్టాలి. కొంత ఎమౌంట్ దాటితే మూడు వంతులు గవర్నమెంట్ కు పోతుంది. ఒక భాగమే మనకు.

Venu అంటాడు “ఏదో వస్తున్నవి. మనం ఎంజాయ్ చేస్తున్నాము. ఏ కొరతా లేకుండా పిల్లలకు ఇంట్లోనే కంప్యూటర్ పెట్టి నేర్పిస్తున్నాను. ఏమి ఖర్చు లేదు. నాకేమీ ఇబ్బంది లేదు. పది వేలు రూపాయలు అయినా సరిపోతుంది. (సార్: నాకు రెండు వేలు ఖర్చు సార్ !). ఉదయాన్నే పిల్లలకు ఇడ్లీ లేకుంటే చద్దన్నం ఉదయాన్నే తినే పోతారు. సినిమాకు తిప్పే ప్రసక్తి లే, టీవీలోనే చూస్తారు, ఎప్పుడైనా కావాలంటే. నాకు క్వార్టర్ కూడా వాళ్ళే ఇస్తారు, కాబట్టి బాడుగ ఖర్చులు కూడా లేవు. అలవాటున నా భార్య గుడ్డలు చేతితోనే వుతుకుతుంది. ఇస్త్రీ ఆమె రుద్దేది. అయితే వాడికి కంటెంట్మెంట్ అన్నమాట, అది ! (మాస్టారు) వారితో సహచర్యం చేసిన

దానికి. “తృప్తీ - శాంతి లేని మానవుడు సప్తద్వీపములందైన చక్కం బడునే” అనే సామెత ఉంది. వాడికి తృప్తిగా ఉంది, ఇంక నాకు అది చాలు అని.

ఎంతఉన్నా అనవసరపు ఖర్చులు పెట్టుకొని ఇంట్లో సరిపోవటం లేదని బాధపడట్లేదు.

అది లేదు, ఇది లేదు అని లగ్జరీ కి పోతే ఏమీ చాలదు. నీకు ఏమి చాలుతుంది. మేము ఇస్తామనే అందరూ ఫ్రెండ్స్ ! ఏమి నాకు ఇప్పుడు ? ఏమి తక్కువ అంటాడు. మాస్టర్ ఇస్త్రీ బట్టలు లేకుండా కాలేజీ కి వెళ్ళినట్లు ఉంది. అట్ల ఎంత మంది ఉంటారు, అమ్మ ?

గవర్నమెంట్ కి ఉన్నదున్నట్లుగా, లెక్క చెప్పు. తప్పించుకునే మార్గాలు, కట్టకుండా ఉండే మార్గాలు బోలెడున్నాయి. ఆడిటర్ ను పెట్టుకొని నెలకు వెయ్యి రూపాయలు అతనికి ఇస్తే 10,000 రు తగ్గెట్లు చెబుతాడు.

మస్తానయ్య అని నాకోక ఫ్రెండ్ ఉన్నాడు. జ్వరం మాత్రలు, బేదులు మాత్రలు ఇచ్చేవాడు. చచ్చిపోతున్నాను సుబ్బరామయ్య ఈ వ్యవహారంతో అంటాడు. ఏమి రా ? నీకు అంత కష్టం ఏమి వచ్చింది అంటే, ఈ గవర్నమెంట్ లంజాకొడుకు మనను బ్రతకనిస్తున్నాడా ? అంటాడు. ఏమి ? అంటే ట్యాక్స్ కట్టాలని. అదిలేకుండా చేసుకోవాలంటే ఆడిటర్ ను పెట్టుకుని వారికి ఫోన్లో చెబుతూ ఉండాలన్నమాట. దానిని ఎట్లా చేయమంటావు ? ఆయనకు డబ్బులు ఇయ్యాలి.

మరోకతను గుడ్స్ కంపెనీలో మేనేజర్. వాడికి 20వేల జీతం. పైన ఇంకో 20 వేలు వస్తాయట. 40 వేల ఆదాయం చూపిస్తే 15వేలు వస్తుంది, మిగిలినది గవర్నమెంట్ కు పోతుంది. తప్పుడు లెక్కలు రాస్తే ఇదంతా మిగులుతుంది అనుకుంటాడు. ఎందుకో ఈ డబ్బంతా ?

నేను అన్నీ తింటాను అమ్మ ! నూనె తప్పక ఇంకేదైనా తింటా ! ఇడ్లీ రవ్వ 5 కిలోలు తినేస్తా ! 10 కిలోలు అయినా తినేస్తా ! వాడు పొద్దున్నే ఒక ఇడ్లీ

తినాలంతే ! అంతకు ఎక్కువ తింటే పట్టుకుంటుంది. మధ్యాహ్నం కొన్ని గ్రాములు అన్నం తినాలి అంతే. ఎక్కువ తింటే అవుట్.

దేనికి కిదంతా ? ఏమీ తినడానికి లేదు. అంటే "అందుకే కదా నీకు దగ్గరికి వచ్చేది నేను" అంటాడు. గవర్నమెంట్ కు తప్పుడు లెక్కలు చెప్పకు అంటే. అది మాత్రం చెప్పబాకు అంటాడు. అతనికి ఏమి రోగం ? అంటే షుగర్. షుగర్ ఉంటే ఎక్కువ తింటే రీడింగ్ పెరిగిపోతుంది, పడిపోతారు.

మా మామ కొడుకు ఒకడు షుగర్ లెక్క చేయకుండా ఎట్లంటే అట్లే చేస్తుంటే బస్సు దిగుతూ పడిపోయాడు. తలకాయ పగిలింది. కరెక్ట్ గా అప్పుడే నిలిపాడు. సామాన్లు చాలా పట్టుకుని ఉన్నాడు. వెంటనే నిలువుగా పడిపోయాడు. చావలేదు, బ్రతికాడు కానీ చాలా ఇబ్బంది అయింది. ఇప్పుడేం అంటే మరల కిడ్నీ ఆపరేషన్. కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్నాడు. నాకంటే చిన్నవాడు. నాకు 15 ఏళ్లకు వాడికి ఐదేళ్లు. ఇంత చిన్నప్పుడే కిడ్నీ ఆపరేషన్ అట. చేస్తుంటే చీము పట్టి కిడ్నీ తీసేశారట. ఏందో లేజర్ ట్రీట్మెంట్ అట. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్చారు, నెల్లూరులో. దాంట్లో చేరిస్తే కూడా చీము పెట్టిందట. ఎందుకు ఈ డబ్బంతా ? శని !

నాకు స్వామి ఏమీ లేకుండా చేశారు. దానిమ్మ నాయాలు ! నూనె లేకుంటే పోయింది. ఎన్నో ఇంట్రికశిస్ ఉంటాయి. భగవంతునికే తెలుస్తుంటాయి ఆ ఇంట్రికశిస్ సూక్ష్మంగా. ధర్మ సూక్ష్మం భగవంతుడికి తెలుసు. ధర్మ సూక్ష్మాన్ని మనం ఆచరించే దానికి భయం పెట్టాడు లోపల. మాస్టారు " సినిమా కూ ఇచ్చే డబ్బు బ్లాక్ మనీ హోల్డర్ పర్సులోకి పోతుంది" అన్నారు. బ్లాక్ మనీ హోల్డర్ ను మన ఎంకరేజ్ చేయొచ్చా ! అది తప్పు కదా ! అది ఒక భయం. అది మొదలు సినిమాలు లేదు. ఎందుకురా నువ్వు బ్రతికేది? సినిమా చూడకుండా ? నువ్వు ఎందుకురా బ్రతికేది అంటారు అందరు. సినిమాచూసి బ్లాక్ మనీ హోల్డర్ కు డబ్బులు ఇవ్వలేను, నా బ్రతుకు నేను బతుకుతా!

"నువ్వు వడ్డీ వ్యాపారం చేస్తే అమ్మాయికి పడుపు వృతి నేర్పినట్లు" అన్నారు. అది మానేశా. ఇప్పుడు ఇంట్లో పెద్ద నస. నీవు అంతా పంచి

పెడుతున్నావని. ఎట్లా గొట్లా కనిపెడతారు.  మన దగ్గరకు వచ్చి చెబుతారు. వాళ్లు నాకు మునిగిపోతుంది, ప్రాణం పోతుంది, అంటారు. నీవు అది తీసుకుపో అంటాను.

డబ్బులు డబ్బులు ఇస్తే ఇస్తారు. ఊరికే చేయడమే, వాడు కాయితం కూడా రాసేది లేదు. వాడికి ప్రాప్తం ఉంటే పోద్ది. మనకు రావాల్సి ఉంటే వస్తుంది. డబ్బులు తీసుకున్నా మంటే అమ్మాయికి పడుపు వృతి నేర్పించటంఅనే భయం పెట్టారు లోపల.

చిన్న పైసా గవర్నమెంట్ కు ఎగ కొట్టినా సరే రాజద్రోహం అనే మాటతో ఎంత భయం పెట్టేసాడు లోపల. ఏదైనా సరే గవర్నమెంట్ సొమ్ము ఒక్క రవ్వ తీసుకోకూడదు. అందుకే మూడేళ్లు నేను కరెంట్ లేదని ఏడ్చింది. కరెంటు వాకిటి ముందు ఉంది. వాడు తీసుకో అంటాడు. మీటర్ లేకుండా నేను తీసుకోనంటాను. పోనీ నువ్వు డబ్బు కట్ట వద్దులే, తర్వాత మీటర్ పెడతాను, నీవు తీసుకో. ఎవరైనా వస్తే నాది జవాబు అంటాడు లైన్మెన్.

మనం అతనికి డబ్బు ఇచ్చినా అది గవర్నమెంట్ కు వెళ్ళవు. గవర్నమెంట్ కు ఎట్లా పోతాయి ? మనం ఎంతైనా వాడుకుంటాం. ఒకవేళ ఇస్తే ఒక 100 వీడికి ఇస్తాం.  సంవత్సరం అంతా వాడుకొని ఒక వంద రూపాయలు చేతిలో పెడితే పోయిందా ?  గవర్నమెంట్ కి వెళుతుందా? వాడికి అనవసరంగా ఇవ్వటం  తప్పు !  వాడికి వచ్చే జీతం వాడికి గవర్నమెంట్ ఇస్తుందా ? ఇంకేమి ? దొంగ తిండి మనం మేపడం ఎందుకు ? సార్ “దేశమంతా ఇట్లా ఉంటే బాగు పడిపోతుంది దేశము” అంటాడు.

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**